# పుస్తక సమీక్ష

## అదృష్ట కరదీపిక




**లెక్కలూ,** ఎక్కాలూ వంటబట్టించుకున్న గణిత మేధావి కూడా ఆర్థశాస్త్రం దగ్గరికి వచ్చేసరికి బెంబేలెత్తిపో తుంటాడు. ఆర్థికాంశాల్లో అన్నివేళలా ఒకే మంత్రం పని స్తానంటే కుదరదు. కొన్నిసార్లు గోరంత పెట్టుబడికి కొండంత లాభాలు రావొచ్చు. ఇంకొన్నిసార్లు కొండంత పెట్టుబడికి రవ్వంత లాభం రాకపోవచ్చు. లాభాల వాటాల్లో హెచ్చుతగ్గులున్నా సంపన్నుల జీవశైలిపై అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఎందుకంటే పోయిన చోటే వెతుక్కోగల శక్తిసామర్థ్యాలు వారికి ఉంటాయి.

కానీ, మధ్యతరగతి జీవికి అడుగడుగునా గండాలే! ఒక సగటు కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలంటే ఏం చేయాలి? సంపాదించిన డబ్బును ఎక్కడ పెట్టుబడి పెట్టాలి? ఎంత పెట్టాలి? ఎప్పుడు లాభాలు తీసుకోవాలి? నష్టాలు ఎదురైతే వాటిని ఎలా పూడ్చుకోవాలి? ఈ ప్రశ్నలన్నిటికీ 'పైసల ముచ్చట్లు' సంకలనంలోని విశ్లేషణాత్మక వ్యాసాలు నిఖార్సైన సమాధానాలు చెబుతాయి. అవగాహనా రాహిత్యంతో ఎంతోమంది విత్తును చిత్తు చేసుకొని విపత్తులు కొనితెచ్చుకుంటారు. అతి జాగ్రత్తతో కాసుల వేటలో శ్వాస తీసుకోవడం కూడా మర్చిపోయేవాళ్లూ ఉంటారు. సంపాదించడమే చేతకాని వాళ్ల సంగతి సరేసరి! 'పైసల ముచ్చట్లు' సంకలనంలో ఈ తరహా వ్యక్తుల జీవిత పాఠాలను ప్రస్తావిస్తూ.. అద్భుతమైన పరిష్కార మార్గాలను సూచించారు రచయిత.

వ్యక్తిగత ఆర్థిక నిర్వాహకుడిగా పేరున్న ఎం.రాంప్రసాద్ రాసిన ఆర్థిక వ్యాసాలు పెట్టుబడి అంటే బ్రహ్మపదార్థమని భావించే సగటు ఉద్యోగులకు బ్రహ్మాస్త్రాలు. చాలీచాలని వేతనంతో భారంగా బతుకులు వెళ్లదీసుకుంటున్న మధ్యతరగతి వారికి ధైర్యాన్ని నూరిపోసే ఔషధులు. ఈ వ్యాస సంపుటిలోని ప్రతి పుటలోనూ ఓ సత్యం దాగి ఉంది. కొన్ని వ్యాసాలు చేతులు కాలాక ఆకులు పట్టుకునే తొందరపాటు జీవులకు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ బతుక్కి ఇది చాలు అనుకొనే నిరాశావాదులను కదం తొక్కించే ఉత్ప్రేరకాల్లాంటి వ్యాసాలైతే కొల్లలు ఉన్నాయి. కొరుకుడుపడని ఆర్థిక సూత్రాలను కూడా కథలుగా, వ్యక్తుల మధ్య సంభాషణగా, లెక్కాపత్రంతో సోదాహరణంగా వివరించిన తీరు బాగుంది. 'పైసల ముచ్చట్లు' శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రిక ఆదివారం అనుబంధం 'బతుకమ్మ'లో దాదాపు రెండేండ్లుగా ఈ వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఆ వ్యాసాలన్నిటినీ గుదిగుచ్చి పాఠకలోకానికి అందించాలన్న రచయిత సంకల్పం ముదావహం.

**పైసల ముచ్చట్లు**

**రచయిత:** ఎం.రాంప్రసాద్
**పేజీలు:** 173, **వెల:** రూ.349
**ప్రతులకు:** https://rpwealth.in/
040-45016362
**వాట్సాప్:** 63043 69047
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

... శ్రీ

## బుక్ షెల్ఫ్

**గోటీలాట**
**(పిల్లల కథలు)**



**రచయిత:**
గరిపెల్లి అశోక్
**పేజీలు:** 52
**వెల:** రూ.80
**ప్రతులకు:**
98496 49101

## ఘనం.. పీవీ వనం





### మిరాకిల్ మొక్క రణపాల

మన చుట్టూ ఉండే చెట్టూ చామల్లో మనకు తెలియని ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి ఓ విలువైన మొక్క రణపాల. లెక్కకు మిక్కిలి సుగుణాలు కలిగి అనేక రుగ్మతలకు చెక్ పెట్టే దీన్ని 'మిరాకిల్'గా దీన్ని చెప్పవచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 150 రకాల రోగాలను నయం చేసే అద్భుతం ఇది. కిడ్నీలో రాళ్లను సైతం తొలగింపజేయగల సత్తా దీనికి ఉందన్నది వైద్య నిపుణులు చెప్పేమాట. అలాంటి మొక్క విశిష్టతలు మరెన్నో తెలుసుకుందాం.

ఈ మొక్క ఉష్ణ మండల ప్రాంతాల్లో పెరుగుతుంది. మిరాకిల్ లీఫ్ అనీ, పత్తర్ పట్టా అని కూడా పిలుస్తారు. ఆకులు మందంగా ఉంటాయి. రుచి కొంచెం పుల్లగా, వెగటుగా ఉంటుంది. ఆకు అంచుల నుంచి మొగ్గల్లాగా మొలిచి క్రిందపడి మళ్లీ మొలకెత్తుతాయి. ఆకులను నాటి కూడా మరో మొక్కను తయారుచేసుకునే అవకాశం ఈ మొక్కకు ఉంది. ఉబ్బసం, జలుబు, దగ్గు, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలకు చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు. గాయాలను నయం చేసేందుకూ వాడతారు. చెట్టు ఆకుల నుంచి కిడ్నీలోని రాళ్లకు మందు తయారు చేస్తారు. ఇంటి ఆవరణలో సులభంగా పెరిగే ఈ మొక్కలను అలంకరణ కోసం కూడా పెంచుకుంటారు. గాలి బుగ్గలా మొగ్గలు తొడిగి, లేత గులాబీ + గ్రీన్ (సాప్) రంగుల్లో ప్రారంభమై పువ్వులు... ఉల్లి పింక్ వర్ణంలోకి మారు గుత్తులు గుత్తులుగా చాలా అందంగా పూస్తాయి. అతి తక్కువ ఖర్చు, శ్రమతో పెరిగే రణపాలను పాషాణబేధి అని కూడా అంటారు. దీని కషాయం క్రమం తప్పకుండా సేవించడం వల్ల రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రక్తపోటునూ నియంత్రించే ఇది ప్రతి ఇంట్లో ఉండాల్సిన ముఖ్యమైన మొక్క. మా వనంలో ఇవి దాదాపు 20 మొక్కలు ఉన్నాయి. మరింతగా వీటిని నాటి వాటి ప్రాముఖ్యతను విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నాం.

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం

రమేశ్ తనను ఎటూ కదలకుండా కుర్చీలో కట్టిపడేశాడంటూ రిపోర్ట్‌లో తన్మయి చెప్పింది. పోలీసులు ఇంటికెళ్లినప్పుడు కూడా కుర్చీలో అలాగే కదలకుండా ఉండిపోయింది. ఇంట్లోకి వెళ్లిన పోలీసులే ఆమె కట్లు విప్పారు. నిజంగా, రమేశ్ ఎటూ కదలకుండా కుర్చీలో తన్మయిని కట్టిపడేస్తే ఆమె పోలీసులకు ఎలా ఫోన్ చేసినట్టు? ఇదే విషయాన్ని గుర్తించిన రుద్ర.. ఫోన్ కాల్ డేటాను తెప్పించుకోవడంతో పాటు.. తన్మయి ఇంటి వెనుకున్న మరో బిల్డింగ్ సీసీటీవీ ఫుటేజీని తెప్పించుకొని తన క్యాబిన్‌లో ప్రత్యేకంగా పరిశీలించాడు. ఆఫీస్ కొలిగ్‌తో తన డేటింగ్ విషయాన్ని కృష్ణ గుర్తించడంతో బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి తన్మయి తమ్ముడిని చంపింది. అయితే కృష్ణ అప్పటికే తన్మయి అకౌంట్ నుంచి ఫుడ్ ఆర్డర్ ఇవ్వడం.. ఇంతలో డెలివరీ బాయ్ రావడంతో తన్మయి తాను తప్పించుకోవడానికి ఇంత నాటకం ఆడినట్టు తదుపరి విచారణలో తేలింది. బాయ్‌ఫ్రెండ్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.